## Table of Contents

**గోబ్బెమ్మ పాటలు** ..... 2
- పాట– 1 ..... 2
- పాట– 2 ..... 3
- పాట– 3 ..... 4
- పాట – 04 ..... 4
- పాట -05 ..... 5
- పాట -6 ..... 6
- పాట -7 ..... 7
- పాట- 8 ..... 9
- పాట -9 ..... 10
- పాట- 10 ..... 10
- పాట -11 ..... 10
- పాట -12 ..... 12

**భోగి పళ్ళు పాటలు** ..... 13
- పాట -1 ..... 13
- పాట -2 ..... 14
- పాట -3 ..... 15
- పాట -4 ..... 16

# గోబ్బెమ్మ పాటలు

పాట– 1

అటవీస్థలములు కడుగుదుమా వటపత్రంబులు కోయుదమా
చింతాపిక్కాలాడుదమా – సిరిసిరినవ్వులునవ్వుదమా
!!అ ||

గుంటలు గుంటలు త్రవ్వుదుమా – గోళీ కాయాలాడుదమా
చల్లని గంధం తీయుదమా – చెలియా మెడపై పూయుదమా!!అ ||

దాగుడుమూతాలాడుదమా– టక్కరి దొంగను పట్టుదమా
చక్కని చదువులు చదువుదమా – చదువులతల్లికి మొక్కెదమా!!అ ||

సన్నాజాజులు గుచ్చుదమా – సఖియా జడలో కూర్చుదమా
కోతికొమ్మచ్చులాడుదమా – కొమ్మలచాటున దాగుదమా !!అ ||

: ఈ పాటలన్నీ గొబ్బెమ్మల చుట్టూ. పిల్లలందరూ తిరుగుతూ చప్పట్లు
కొడుతూ పాటకు తగ్గ అభినయంతో తిరుగుతూ ఉండాలి.

పాట– 2

ఏలవచ్చెనమ్మ కృష్ణుడేలవచ్చెనే!!2!!
ఈ మాయదారి కృష్ణుడొచ్చి మహిమ చూపెనే!!2!!

ఉట్టిమీద పాలుపెరుగు ఎట్లుదించెనే !!2!!
కొట్టబోతె దొరకడమ్మ చిన్ని కృష్ణుడు ॥వాడు కొట్టబోతే॥ !!2!!

చీరలన్ని మూటగట్టిన చిలిపికృష్ణుడు !!2!!
పొన్నచెట్టు మీదనుంచి పొంచిచూసెనే ॥వాడు పొన్నచెట్టు!! !!ఏల॥

కాళిందిని మడుగులోన అణచినాడమ్మా!!2!!
వీడు బాలుడు కాదమ్మా భగవంతుడు !!2!! !!ఏల!!

వెన్నెలకును సన్నజాజులు సరముకూర్చెనే
సరముకూర్చి మెడనువేసి సరసమాడెనే ॥ఏల॥

## పాట– 3

ఒకేసిపువ్వు నీ సిగన చిటికెడు కుంకుమ నానుదుట
దోసెడు పసుపు నాకాళ్ళకు చల్లనిగంధం నామెడకు
చాలు చాలు అక్కల్లారా సంపంగి మొగ్గల్లారా

జానకిగౌరీ గోబ్బిల్లో
గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో

ఇలాగే రెండేసి... మూడేసి... నాలుగేసి... ఐదేసి పూలవరకు పాడుకోవచ్చు

## పాట – 04

దుక్కులు దుక్కులు దున్నారంట ఏమిదుక్కులు దున్నారంట
రాజుగారితోటలో జామదుక్కులు దున్నారంట
అలనాటిఅక్కలారా, చంద్రగిరిభామల్లారా, భామలగిరి గొబ్బియ్యళ్ళో గొబ్బియ్యళ్ళో
విత్తనం విత్తనం వేసారంట ఏమివిత్తనం వేసారంట
రాజుగారి తోటలో జామవిత్తనం వేసారంట ఆనాటి!
మొక్కమొక్క మొలిచిందంట ఏమిమొక్క మొలిచిందంట
రాజుగారితోటలో జామమొక్క మొలిచిందంట | ఆనాటి||
మొగ్గమొగ్గ తొడిగిందంట ఏమిమొగ్గ తొడిగిందంట స
రాజుగారి 'తోటలో 'జామమొగ్గ తొడిగిందంట || ఆనాటి!
పువ్వుపువ్వు పూసిందంట ఏమిపువ్వు పూసిందంట
రాజుగారి తోటలో జామపువ్వు పూసిందంట || ఆనాటి!
పిందపింద చేసిందంట ఏమిపింద వేసిందంట
రాజుగారి తోటలో జామపింద వేసిందంట || ఆనాటి||
కాయకాయ కాసిందంట ఏమికాయ కాసిందంట
రాజుగారి తోటలో జామకాయ కాసిందంట || ఆనాటి!

పండుపండు పండిందంట ఏమిపండు పండిందంట
రాజుగారి తోటలో జామపండు పండిదంట || ఆనాటి!

## పాట -05

గొబ్బియ్యళ్ళో గొబ్బియ్యళ్ళో గొబ్బియ్యళ్ళో
మనసీతాదేవి వాకిటవేసిన గొబ్బియ్యళ్ళో

మాణిక్యాలాముగ్గులు వేసి గొబ్బియ్యళ్ళో
ఆ ముగ్గుల మీద మల్లెపూలు గొబ్బియ్యళ్ళో

నవరత్నాల ముగ్గులు వేసి గొబ్బియ్యళ్ళో
ఆ ముగ్గుల మీద మొగలి పూలు గొబ్బియ్యళ్ళో

ధాన్యపురాసుల ముగ్గులువేసి గొబ్బియళ్ళో
ఆ ముగ్గుల మీద సంపెంగలు గొబ్బియ్యళ్ళో

రంగురంగుల ముగ్గులువేసి గొబ్బియళ్ళో
ఆ ముగ్గుల మీద మందారాలు గొబ్బియ్యళ్ళో

భూదేవంతా ముగ్గులువేసి గొబ్బియళ్ళో
ఆ ముగ్గుల మీద నక్షత్రాలు గొబ్బియ్యళ్ళో

ధాన్యపురాసుల ముగ్గులువేసి గొబ్బియళ్ళో
ఆ ముగ్గుల మీద సంపెంగలు గొబ్బియ్యళ్ళో

లక్ష్మీరథముల ముగ్గులువేసి గొబ్బియళ్ళో
ఆ ముగ్గుల మీద తులసీదళములు గొబ్బియ్యళ్ళో

## పాట -6

ఒక వెయ్యి ఇస్తాము ఒక పలుకు ఇస్తాము రావయ్య
పెళ్ళికొడుక  నాగవల్లికి
ఒక వెయ్యి అక్కరలేదు ఒక్క పలుకు అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

మూడువేలు ఇస్తాము ముచ్చటపిల్లనిస్తాము రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
మూడువేలు అక్కరలేదు ముచ్చట పిల్లా అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

నాలుగువేలు ఇస్తాము నల్లపిల్లనిస్తాము రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
నాలుగువేలు అక్కరలేదు నల్లపిల్ల అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

ఐదువేలు ఇస్తాము అరటితోట ఇస్తాము రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
ఐదువేలు అక్కరలేదు అరటితోట అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

ఆరువేలు ఇస్తాము హారతిపళ్ళెం ఇస్తాము రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
ఆరువేలు అక్కరలేదు హారతిపళ్ళెం అక్కరలేదు రామండి మామగారు నాగవల్సికి

ఏడువేలు ఇస్తాము ఏడ్చే పిల్లనిస్తాము రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
ఏడువేలు అక్కరలేదు ఏడ్చే పిల్ల అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

ఎనిమిదివేలు ఇస్తాము ఎర్ర పిల్లనిస్తాము రావయ్య
 పెళ్ళికొడుక నాగవల్లికి

ఎనిమిదివేలు అక్కరలేదు ఎర్రపిల్ల అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

తొమ్మిదివేలు ఇస్తాము తొక్కుడు సైకిలు ఇస్తాము  రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
తొమ్మిదివేలు అక్కరలేదు
తొక్కుడు సైకిలు అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి
పదివేలు ఇస్తాము తొక్కుడు పందిరి మంచము ఇస్తాము  రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
పదివేలు అక్కరలేదు
పందిరిమంచము అక్కరలేదు రామండి మామగారు నాగవల్లికి

లక్షవేలు ఇస్తాము లక్ష్మీకాంతమును ఇస్తాము  రావయ్య పెళ్ళికొడుక నాగవల్లికి
లక్షవేలు కావాలి
లక్ష్మీకాంతము కావాలి వస్తామండి మామగారు నాగవల్లికి

## పాట -7

సంకురాతిరి పండగొచ్చే గొబ్బియళ్ళో
పుణ్యమాసం పండగొచ్చే గొబ్బియలళ్ళో
సూర్యదేవుడొచ్చినాడు గొబ్బియళ్ళో
మకర రాశి చేరినాడు గొబ్బియళ్ళో

కళ్లాపిచల్లినారు గొబ్బియళ్ళో
ముగ్గులెన్నో వేసినారు గొబ్బియళ్ళో
గొబీపూలు పెట్టినారు గొబ్బియళ్ళో
గుమ్మడిపూలు గుచ్చినారు గొబ్బియళ్ళో

బంతిపూలు కట్టారు గొబ్బియళ్ళో
మామిడి తోరణాలు కట్టినారు గొబ్బియళ్ళో

గడపకు పసుపు పూసినారు గొబ్బియళ్ళో
గంగిరెద్దు మేళాలొచ్చాయి గొబ్బియళ్ళో

గాలిపటాలెగరేసారు గొబ్బియళ్ళో
హరిదాసు వచ్చినాడు గొబ్బియళ్ళో
బొమ్మలకొలువు పెట్టినారు గొబ్బియళ్ళో
ఇంటినిండ ధాన్యాలు గొబ్బియళ్ళో

సంకురాత్రి లక్ష్మీవచ్చే గొబ్బియళ్ళో
గొబ్బియళ్ళో – – – గొబ్బియళ్ళో– – –

## పాట- 8

పల్లవి:

గొబ్బియళ్ళో గొబ్బియళ్ళో కొండలయ్యకు గొబ్బియళ్ళో
ఆదిలక్ష్మి అలమేలు మంగకు అందమైన గొబ్బియళ్ళో

చరణం:

కన్నెపిల్లలు కోర్కెలు తీర్చే దండాలయ్యకు గొబ్బియళ్ళో
ముద్దుగుమ్మ బంగారు బొమ్మ రుక్మిణమ్మకు గొబ్బియళ్ళో

చరణం:

చల్లగ ప్రజలను యే ఏలిన రేడు రామయ్యతండ్రికి గొబ్బియళ్ళో
కన్నతల్లి కల్పవల్లి సీతమ్మతల్లికి గొబ్బియళ్ళో

చరణం:

పాడిపంటలు తులతూగే మా భారతమాతకు గొబ్బియళ్ళో
శాంతి, సౌఖ్యం, ధర్మం నిల్పే స్వతంత్రలక్ష్మి గొబ్బియళ్ళో

పల్లవి:

## పాట -9

గొబ్బి గొబ్బి అని గొబ్బి పెట్టరే గోపబాలికలు గొబ్బి తట్టరే
ముద్దులొలుకుతూ ముంగిల్లలోన ముత్యాల హారాల ముగ్గుపెట్టరే
చరణం:
తల్లిగొబ్బెమ్మకు తలనిండ పూలెట్టి పిల్లగొబ్బెమ్మకు పిండివంటలు పెట్టి
ముంగిట్లో చేరి ముద్దుగుమ్మలు మువ్వల్లసందళ్ళ గొబ్బితట్టరే
చరణం:
చిరునవ్వు లొలికించు చిన్నారిపాపలకు సిగనుపూలుపెట్టి పట్టు
వస్త్రముగట్టి, భామలంతాగూడి భోగిపండ్లుపోసి పడతులంతాగూడి
పాటలుపాడంగ పండు తాంబూలాలు పంచిపెట్టరే

## పాట- 10

సుబ్బిగొబ్బెమ్మ సుబ్బణ్ణియ్యవే – – తామరపువ్వంటి తమ్ముణ్ణియ్యవే
చేమంతి పువ్వంటి చెల్లెల్నియ్యవే – – గుమ్మడిపువ్వంటి గురువునియ్యవే
కలువపువ్వంటి కలిమినివ్వవే – – బీరపువ్వంటి బావనియ్యవే
మల్లెపువ్వంటి మావనియ్యవే – – అరటిపువ్వంటి అత్తనియ్యవే
పున్నాగపువ్వంటి పుత్తడినియ్యవే – – నారింప పండంటి నగల్నియ్యవే
కమలాపువ్వంటి కమ్మల్నియ్యవే – – మొగలిపువ్వంటి మొగుడ్నియ్యవే

## పాట -11

పల్లవి:
గొబ్బియళ్ళో సఖియా వినవే
చిన్ని కృష్ణుని సోదరి వినవే కృష్ణుని చరితము వినవే

చరణం:

అష్టమినాడు గోకులమందు చిన్నికృష్ణుడు జననమంది

అందరి కోర్కెలు తీర్చేనే ||

చరణం:

మోహన మురళీ గానముచేసి రాసక్రీడలు రాధతో ఆడే

గోవుల రక్షణ చేసెనె ||

చరణం:

పాలు, వెన్న ఆరగించి గోపెమ్మలతో ఆటలు ఆడి

మహిమలు ఎన్నో చూపెనే ||

చరణం:

ద్రౌపది దేవి కృష్ణ అనగా వలువలొసంగి అభయము

ఇచ్చి దుష్టసంహారము చేసేనే ||

చరణం:

కురుపాండవ సమరమందు దుఃఖితుడైన పార్ధుని

చూచి హితమును చెప్పి వీరుని చేసి చూపెనే ||

చరణం:

దరిద్రుడైన కుచేలునకు సంపతినెచ్చే ఈ మాధవుడు

అతని కోర్కెలు తీర్చెనే ||

## పాట -12

పల్లవి:
కొలనిదోపరికి గొబ్బిళ్ళో యదుకుల స్వామికి గొబ్బిళ్ళో

చరణం:
కొండ గొడుగుగా గోవుల గాచిన
కొండొక శిశువుకు గొబ్బిళ్ళో
దుండగంపు దైత్యులకెల్లను తల
గుండు గండనికి గొబ్బిళ్ళో

చరణం:
పాపవిధుల శిశుపాలుని తిట్టుల
కోపగానికిని గొబ్బిళ్ళో
ఏపున గంసుని యిడుముల బెట్టిన
గోపబాలునికి గొబ్బిళ్ళో

చరణం:
దండి వైరులను తరిమిన దనుజుల
గుండె దిగులునకు గొబ్బిళ్ళో
వెండి బైడియగు వేంకటగిరిపై
కొండలయ్యకును గొబ్బిళ్ళో

# భోగి పళ్ళు పాటలు

## పాట -1

చిట్టి చిట్టి తండ్రికి చిన్నారి బాబుకి - భోగి పళ్ళు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భ్ పళ్ళు పోద్దాము రమణులార

రేగుపళ్ళు,పూరేకులు చిన్ని చెరుకు ముక్కలు నాణేలు శెనగలు కలబోసి భోగివేళ
చిట్టి చిట్ట తండ్రికి చిన్నారి బాబుకి - భోగి పు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భోగి పళ్ళు పోద్దాము రమణులార

అరసం ఇచ్చునని ఆయురారోగ్యములు ఐశ్వర్యము ఆనందము నూరేళ్ళు నిలవాలని
చిట్ట చిట్టి తండ్రికి చిన్నారి బాబుకి - భోగి పళ్ళు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భోగి పళ్ళు పోద్దాము రమణులార

దినదినమూ ఎదుగువేళ దిష్టికళ్ళు పడరాదని దిగదుడిచీ దీవించి శిరసు మీద సంబరాన
చిట్టి చిట్టి తండ్రికి చిన్నారి బాబుకి - భోగి వు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భోగి పళ్ళు పోద్దాము రమణులార

పిల్లపాపలున్న ఇంట పేరంటం పిలువనంప చక్కనైన పడతులంంత సాయంత్రపు వేళ చేరి
చిట్టి చిట్టి తండ్రికి చిన్నారి బాబుకి - భోగి పళ్ళు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భోగి పళ్ళు పోద్దాము రమణులార

ముత్తయిదువలంత కూడి ముద్దు పాపలకి ఆదిత్యహృదయాన్ని భక్తిమీర చదువుతూ
చిట్టి చిట్టి తండ్రికి చిన్నారి బాబుకి - భోగి పు పోద్దాము భామలార
ముద్దు ముద్దు కూనకి మురిపాల పాపకీ - భోగి పళ్ళు పోద్దాము రమణులార

## పాట -2

గిపళ్లు - పాట - అమ్మపాట -

పల్లవి:
పకపక నవ్వుచు పరుగిడి బోకురా ||2||
బాలగోపాల భోగిపళ్లు పోసెదరారా ||2|| ||పకపక||

చరణం1:
ఫణతి యశోదా భాగ్యఫలంబని ||2||
బాలగోపాల భోగిపళ్లు పోసెద రారా ||2|| ||పకపక||

చరణం2:
నిటలము నందున కుటిల కుంతలములో ||2||
నటనము చేయుచు ఇటురారా కృష్ణా ||2|| ||పకపక||

చరణం3:
గోవర్ధన గిరి గొడుగుగ యెత్తి ||2||
గోపబాలురను కాపాడిన కృష్ణా ||2||
||పకపక||

చరణం4:
అతివ యశోదా అదృష్టంబని ||2||
అడుగుకు అరిసెలు అతివలందివ్వగను ||2||
||పకపక||

# పాట -3

పల్లవి:

శశిముఖులారా రారే | మనపసిబాలురకు భోగిపళ్లు పోయుడు

చరణం:

అద్దంపు చెక్కిళ్ళు ముద్దు టుంగరాలు
దిద్దిన కస్తూరి తిలకము మెరయగ

చరణం:

మంగళాకారులు మదనసుందరూలు
రంగైన పీఠముపై రమణీ పసి బాలురకు

చరణం:

మూడేసి దోసిళ్ళు మురియుచూ శిరమున
వేడుకతో మన బాలురకు ముదముతో పోయుదము

## పాట -4

దిష్టి పాట

రా... రా.... రాజకుమారా...

రా... రా... నా... స్వామీ...

రా...రా.... నన్ను వీడిక చిన్ని పాదము తోడ

1) బంగారు పీఠిక వేసి వుంచితిరా...

శంఖ..... చక్ర... శాంగ ధర నీవు దయ చేయరా...

2) ఉప్పునూ ఒక చేత పప్పూ ఒక చేత

ఆదీ శ్రీ కృష్ణా మీకు దృష్టి తీయగను

3) పగడాలు ఒకచేత మూత్యాలొకచేత

సీతా రామ చంద్ర మీకు దృష్టి తీయగను

4) అప్పడాలూ ఒకచేత ఒప్పడాలొకచేత

శ్రీ వేంకటేశా మీకు దృష్టి తీయగను

5) హారతులీయరే వార్ధి శాయికినీ

హారతులీయరే వార్ధి జాస్రుతకూ

6) మంగళము మంగళము వారీజనభా

శ్రీ వేంకటేశా మీకు నిత్య మంగళము